**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.08.2018.**

# అన్న దమ్ముల ఆస్థి తగాదా కేసులో ముగ్గురు నిందితులకు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపుం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.539/2015 సెక్షన్ 324 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన భవానీపురం, రావీచెట్టు సెంటర్‌కు చెందిన 1) మాచవరపు సాంబశివ రావు(37), 2) మాచవరపు శ్రీలక్ష్మీ(30), 3) వలగి గోపాల రావు(35)లకు ఈ రోజు అనగా ది.21.08.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, భవానీపురం, విధ్యాధరపురం, రావిచెట్టు సెంటర్‌కు చెందిన మాచవరపు వెంకటేశ్వర రావు(53) తన తండ్రిగారి ద్వారా వచ్చిన అస్థి కోర్టులో నడుస్తుండగా దానికి సంబందిచిన కరెంట్ బిల్లుకట్టలేదు అని అడిగినందుకు పై నిందితులు దుర్భాషలాడి రాయితో బలవంతంగా కొట్టడం జరిగింది. ఈ క్రమంలో భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ వి.శ్రీనివాసరావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన భవానీపురం, రావీచెట్టు సెంటర్‌కు చెందిన 1) మాచవరపు సాంబశివ రావు(37), 2) మాచవరపు శ్రీలక్ష్మీ(30), 3) వలగి గోపాల రావు(35)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున కుమారి సత్యవాణి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఎనిమిది మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.21.08.2018న నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమాన విధించడం జరిగింది.

---xx---